


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం ఆసిఫాబాద్

సోమవారం 27 అక్టోబర్ 2025 పేజీలు 04


# తెలంగాణ రైసింగ్ 2047 సమిష్టిగా సాధిద్దాం



## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, అక్టోబర్ 26, సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణ రైసింగ్ 2047 లక్ష్యాన్ని రాష్ట్ర యువత సమిష్టిగా సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల ఎఎంసి మైదానంలో సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, సింగరేణి సంస్థ డైరెక్టర్ (పి.పి.) కె.వెంకటేశ్వర్లు, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైసింగ్ 2047 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అభివృద్ధి చేసి దేశంలో నవంబర్ 1 స్థానంలో నిలిపేందుకు రాష్ట్ర యువత సమిష్టిగా కలిసి రావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.



ప్రభుత్వం యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి అధునాతన సాంకేతిక వృత్తి విద్య కోర్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కొరకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా అనేక కోర్సులలో నైపుణ్య శిక్షణ అందిస్తుందని తెలిపారు. నిరుద్యోగ యువత ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని నైపుణ్య శిక్షణతో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న వృత్తి విద్య కోర్సుల ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలను పరుస్తుందని, ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగం పొందిన వారు తమ రంగంలో నైపుణ్యత సాధించాలని తెలిపారు. యువత రాష్ట్ర అభివృద్ధిలో



తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం జాబ్ మేళా కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

## - పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**కాసిపేట, అక్టోబర్ 26, సూర్య మేజర్ న్యూస్** క్రీడల్లో గెలుపోటములు సహజమని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని అంబేద్కర్ స్టేడియంలో కాసిపేట మండల్ ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ క్రికెట్ టోర్నీ తుది సమరానికి ముఖ్య అతిథులుగా




పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ లు హాజరై గెలుపొందిన చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకి టోర్నీ అందించి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓడినవారు బాధపడకుండా మళ్లీ ప్రయత్నించాలని సూచించారు. క్రీడలు ఆడడం వల్ల శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గ్రౌండ్ డెవలప్మెంట్ కు ఎంపీ ఫండ్స్ నుండి నిధులు కేటాయిస్తారని అన్నారని టోర్నీ నిర్వాహకులు తెలిపారు. టోర్నీలో 8 జట్లు పాల్గొనగా, ఫైనల్ కి పల్లంగూడ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ చేరాయి. తుది సమరంలో చెన్నై సూపర్ కింగ్స్ 10 ఓవర్లలో 70 పరుగులు చేయగా, పల్లంగూడ టైటాన్స్ 62 పరుగులు చేసింది. 8 పరుగుల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధించింది. విన్నర్, రన్నర్ జట్లకు ఎంపీ, ఎమ్మెల్యేలు బహుమతులు ప్రధానం చేశారు. టోర్ని నిర్వాహకులు పట్టెం సునీల్, గంగాధరి రాజకుమార్, జాడి శివ, గోమాస కేశవులను ఎంపీ, ఎమ్మెల్యేలు అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్, జనరల్ సెక్రెటరీ మైదం రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోలేటి స్వామి, నాయకులు పుస్కూరి విక్రమరావు, నస్పూరి నర్సింగ్, అక్కిపెల్లి రాజేష్, సల్మాన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఈసిర్వూర్ (టి) మండలంలో

# గుప్తనిధుల కోసం తవ్వకాలు

## - 8 మందికి రిమాండ్

**సిర్పూర్ (టి) సూర్య మేజర్ న్యూస్:** గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన 8 మందిని రిమాండ్ కి తరలించినట్లు ఇంచార్జ్ ఎఫ్ఆర్వో ప్రవీణ్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళితే సిర్పూర్-టి మండలం హీరాపూర్ కి చెందిన నన్న రాజేష్(రాజు) గతంలో ఓ కేసులో జైలుకు వెళ్లగా కౌటాల మండలం గుండాయిపేట కు చెందిన రామ్టెంకి



రాహుల్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. అటవీ ప్రాంతంలో గుప్త నిధులు ఉన్నాయని, జైలు నుండి విడుదల అయ్యాక నీకు చూపిస్తానని రాహుల్ తో నన్న రాజేష్ చెప్పడం జరిగింది. రాజేష్ జైలు నుండి విడుదలయ్యాక లక్ష్మీపూర్ శివారు అటవీ ప్రాంతంలో ఓ చోట తవ్వి, అందులోని రాళ్ళకు బంగారం రంగు పెయింట్ పూసి కొన్ని ఫోటోలు మరియు వీడియోలు తీసి రామ్టెంకి రాహుల్ కి పంపించడం జరిగింది. నిజమేనని నమ్మిన రాహుల్ ఈ నెల 20న గుండాయిపేట గ్రామానికి చెందిన పాల్ రవి, దుర్గం మారుతి, గొంగ్లే కిషోర్, చల్లూర్కార్ సాజన్, రామ్టెంకి సునీల్ మరియు కనికి గ్రామానికి చెందిన దుర్గం రాజారాం లతో కలిసి నిధుల కోసం తవ్వకాలు జరిపడానికి అటవీప్రాంతానికి వెళ్లగా అటవీ అధికారులకు పట్టుపడ్డారు. అటవీ అధికారులు విచారణ జరిపి అనుమతి లేకుండా అటవీ ప్రాంతంలోకి ప్రవేశించి తవ్వకాలు జరిపినందుకు, జంతువు సంరక్షణ చట్టం కింద కేసు నమోదుచేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. అనుమతి లేకుండా అటవీ ప్రాంతాల్లో సంచరిస్తే కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

### కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు



# గుర్తింపు ఉంటుంది

## - బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

**జన్నారం,సూర్య మేజర్ న్యూస్ :** బిజెపిలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రెసిడెంట్ రఘునాథ్ వెరబెల్లి అన్నారు. ( మిగితా…2లో )

## అమరవీరుల స్మరణలో కొవ్వొత్తుల ర్యాలీ

**వాంకిడి, అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వాంకిడి మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.మార్కెట్ ఏరియా ప్రధాన రహదారిపై పోలీసులు, విద్యార్థులు,




స్థానిక ప్రజలు పాల్గొని కొవ్వొత్తులు వెలిగించారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ "ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరుల త్యాగం అమూల్యం. వారి ధైర్యసాహసాలు యువతకు స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో వాంకిడి పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, అక్టోబర్ 26, సూర్య మేజర్ న్యూస్:** బాలసదనము భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేసే విధంగా, అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాలసదనము భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాలల పరిరక్షణ, ఆశ్రయం కొరకు ప్రభుత్వం 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య నిధులతో, బాలసదనము భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ గుత్తేదారుల సమన్వయంతో, నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయంకృషి ఉంటేనే యువకులు ఉద్యోగాలు సాధిస్తారు

**- జాబ్ మేళాతో వేలాది మందికి ఉద్యోగాలు ఎమ్మెల్యే గడ్డం వినోద్ - పట్టుదలతోనే ఉద్యోగం వస్తుంది జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ - సింగరేణి ద్వారా యువతకు ఉద్యోగాలు డైరెక్టర్ పీపీ వేంకటేశ్వర్లు - జాబ్ మేళాకు 6,800 మంది హాజరుకాగా 35,00 మందికి ఉద్యోగాలు - పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ.**

**- బెల్లంపల్లి జాబ్ మేలాలో వక్తలు.**



**బెల్లంపల్లి, అక్టోబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

స్వయంకృషి ఉంటేనే యువకులు స్వంతంగా ఉద్యోగాలు సాదిస్తారని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. ఆదివారం రోజున బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి ఏఎంసీ నెంబర్–2 క్రీడామైదానంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారం నోబల్ ఏద్యుకేషనల్ ఎంపవర్మెంట్ సొసైటీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కు ఎమ్మెల్యే ముఖ్యతిది గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. బెల్లంపల్లి ప్రాంతంలో చదువుకున్న నిరుద్యోగ యువకులు తప్పుదారి పట్టకుండా ఉపాధి వైపు వెళ్లేందుకు సింగరేణి సంస్థ ప్రయివేట్ కంపెనీలతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం గొప్ప విషయమన్నారు. సింగరేణి నాడు 1992లో నష్టాలఊబిలో కూరుకుపోయి బీ ఐ ఎఫ్ ఆర్ లోకి వెళ్లే క్లిష్టపయిస్థితుల్లో సింగరేణి సంస్థకు నాటి దివంగత కేంద్ర మంత్రి గడ్డం వెంకట స్వామి నాటి ప్రధాని పీ వీ నరసింహరావు తో మాట్లాడి రూ,, 650 కోట్ల మారిటో రియం ఇప్పించి సింగరేణి సంస్థను కాపాడిన ఘనత కాకా వెంకటస్వామిదేనన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ యువకుల్లో పట్టుదల ఉంటేనే ఉద్యోగాలు సాధిస్తారనిఅన్నారు. చిన్న ఉద్యోగం సాదించి పెద్ద ఉద్యోగం కోసం యువకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న

సింగరేణి సంస్థ ప్రాజెక్ట్ ప్లానింగ్ డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 140 ఏళ్ల చరిత్ర గల సింగరేణి సంస్థ ఆశయం సమాజ అభివృద్దే ద్యేయంగా పనిచేస్తుందన్నారు. సింగరేణి సంకల్పం సమాజం అభివృద్ధి చెందాలనేదేనన్నారు. నేడు బెల్లంపల్లి, మధిర, మహబూబ్ నగర్, కొత్తగూడెం, మణుగూరు, లాంటి పట్టణాల్లో జాబ్ మేలాలు నిర్వహించి ఇప్పటికి 20 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందనారు.జాబ్ మేళా కు విశిష్ట అతిధిగా హాజరైన పెద్దపల్లి పార్ల మెంట్ సభ్యుడు గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో 50 వేల మందికి ఉద్యోగాలు కల్పించినట్లు ఎంపీ తెలిపారు. బెల్లంపల్లిలో నిర్వహించిన జాబ్ మేళా కు 6,800 మంది హాజరయ్యారన్నారు. వీరిలో 70 కంపెనీలు 3,500 మందికి ఉద్యోగాలు సాధించారాని ఎంపీ అన్నారు. రానున్న రోజుల్లో పెద్దపల్లి ప్రాంతంలో జాబ్ మేళా నిర్వహించాలని ఎంపీ సింగరేణి యజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బొబల్ ఏద్యుకేషనల్ ఎంపవర్ మెంట్ సొసైటీ వ్యవస్థాప అద్యక్షులు డి. సురేష్ కుమార్, స్టేట్ మేనేజర్ గోగర్ల



శోభన్ బాబు లు మాట్లాడారు. బెల్లంపల్లిలో నిర్వహించిన జాబ్ మేళా కు ఆన్ లైన్ ద్వారా 9,500 మంది నిరుద్యోగులు పేర్లు నమోదు చేసుకున్నారని వారు పేర్కొన్నారు. 6,800 మందికి టోకెండ్లు జారీ చేశామని తెలిపారు. 3,500 మందికి ఉద్యోగాలు వివిధ కంపెనీల్లో ఇవ్వటం జరిగిందన్నారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాదాకృష్ణ మాట్లాడుతూ బెల్లంపల్లిలో నిర్వహించిన జాబ్ మేళా కు ఊహించని రీతిలో స్పందన లభించిందన్నారు. జాబ్ మేళా విజయవంతమైందన్నారు.

డీసీపీ ఎగ్గడి భాస్కర్ మాట్లాడుతూ సంఖల్పబలం ఉంటేనే యువకులు ఉద్యోగాలు సాధిస్తారన్నారు. ఉద్యోగాల కోసం కృషిచేసే నిరుద్యోగ యువకులు ఉపాధి విషయంలో తమను సంప్రదిస్తే ప్రయివేట్ కంపెనీలతో మాట్లాడి ఉద్యోగాలు ఇప్పించేందుకు కృషిచేస్థామన్నారు. జాబ్ మేళాల్లో పాల్గొంటేనే ఉద్యోగాలకు యువకులు అడుగులు వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ ఐ ఈ ఎస్ ఎస్ డి మనోజ్, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలెండ్ల సత్య నారాయణ, బెల్లంపల్లి బ్రాంచి సెక్రెటరీ దాగం మల్లేష్, ఎస్ఓ టూ జీఎం ఆర్. విజయప్రసాద్, సీఎంవోఏఐ ప్రెసిడెంట్ ఎస్. రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాం సుందర్, శాంతిఖని ప్రాజెక్ట్ అధికారి అబ్దుల్ కదీర్, సివిల్ ఎస్ ఈ బీ రాము, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవత్ ఝా, వేలాది మంది నిరుద్యోగులు హాజరయ్యారు.

## కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

### : బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

**మొదటి పేజీ తరువాయి...**

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన తర్వాత మొదటిసారి జన్నారం మండలంకు వచ్చిన సందర్భంగా ఆయనకు బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నుండి మెయిన్ రోడ్డు ద్వారా అంగడి బజార్ వరకు ర్యాలీ నిర్వహించారు.



అనంతరం ఒక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో రఘునాథ్ మాట్లాడుతూ జన్నారం మండలం బిజెపికి అనుకూలంగా ఉందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీచేసి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ ఎన్నో అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని, ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేసిన పథకాలను గ్రామాల్లోకి వెళ్లి కార్యకర్తలు ప్రజలకు వివరించాలని, కష్టపడితే కచ్చితంగా ఖానాపూర్ లో బిజెపి జెండా ఎగురుతుందని అన్నారు. కార్యక్రమం అనంతరం రఘునాథ్ వెరబెల్లిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, జిల్లా నాయకులు గాజుల ముఖేష్ గౌడ్, శంకరయ్య, మండల అధ్యక్షులు గుండవరపు మధుసూదన్ రావు, జనరల్ సెక్రెటరీ ఎరుకల రమేష్ గౌడ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు బద్రి నాయక్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 5 కేఎం సైకిల్ ర్యాలీ



**తలమడుగు అక్టోబర్ 26 సూర్య మేజర్ న్యూస్:**

ప్రజలను రక్షించడానికి తమ ప్రాణాలను సైతం లెక్కచేయని అమరవీరులను మేము ఎప్పటికీ స్మరిస్తూ ఉంటామని సీఐ ఫణిందర్ అన్నారు. పోలీసుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు తలమడుగు మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ నుంచి సుంకిడి బస్టాండ్ వరకు దాదాపుగా ఐదు కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రూరల్ సీఐ ఫణిందర్ విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాధిక, పోలీస్ సిబ్బంది మండలానికి చెందిన యువకులు పెద్ద మొత్తంలో హాజరయ్యారు.

## దేవుడు లేనిదే జీవుడు లేడు

### - జై శ్రీమన్నారాయణనామ స్మరణతో మారుమోగిన ప్రాంగణం

**ఖానాపూర్ టౌన్ అక్టోబర్ 26 సూర్య మేజర్ న్యూస్**

సృష్టికర్త దేవుడు లేనిదే జీవుడు లేడని మాధవ సేవగా సర్వప్రాణి సేవ చేసి తరించాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ లో గల శ్రీ గోదా శ్రీకృష్ణ దేవాలయ ప్రతిష్ట కార్యక్రమానికి ఆదివారం ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి వారిని స్థానిక ఎన్టీఆర్ చౌక్ నుండి ఆలయ ప్రాంగణం వరకు ఖానాపూర్ నిర్మల్ మామడ పొన్కల్ వికాస తరంగిణి భక్తులు ఘనంగా మేళ తాళాలతో శ్రీమన్నారాయణ నామస్మరణతో స్వాగతించారు. అనంతరం ఆయన ఆలయ ప్రాంగణంలో జరిగిన హెూమాలను సందర్శించి, శ్రీ గోదా శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టను చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంట్లో దీపం



పెట్టి పూజలు నిర్వహిస్తే ఆ కుటుంబంలో దీప కాంతి వలె శాంతి సౌభాగ్యాలు కలిగినట్లే, దేవాలయాలు నిర్మించి అందులో వాళ్లకు ఇష్టమైన ఆయా దేవత విగ్రహాలను దీపారాధన చేసి పూజిస్తే ఆ గ్రామాలకు పట్టణాలకు ప్రజల శాంతి సౌభాగ్యాలకు ఆ దేవాలయం నిలయంగా మారుతుందని సూచించారు. మనిషికున్న చెడు అహంబావా మార్గాలన మలిచే శక్తి దైవభక్తి ఆధ్యాత్మిక చింతనకే ఉందని తెలిపారు. ఆలయాలు నిర్మించడం సంతోషకరమని వద్దిపర్తి వెంకటరమణ సంకల్పాన్ని రూప రెడ్డి అనిత రెడ్డి రూపంలో ఆలయ నిర్మాణ సహకారాలు అందించి సఫలం చేశారని చిన్న జీయర్ స్వామి అన్నారు. దినచర్యలో గాలి నీరు అగ్ని శ్వాస నిలుపుకోవడానికి ఎంత అవసరమో ఆ శ్వాసలో భగవ భగవత్ ఆరాధన ఎంత ఉంటే అంత ఆనందం తృప్తి జీవితానికి మిగిలిన మిగులుతుంది అన్న జ్ఞానాన్ని మనిషి తెలుసుకోవాలన్నారు. ఎంత సంపాదించినా ఎంత చేసినా చివరికి మిగిలేది మంచి జ్ఞాపకాలేనని అన్నారు. శ్రీ గోదా శ్రీకృష్ణ ఆలయంలొ సంవత్సరాంతం నిత్య పూజ జరపాలని ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని పునీతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ప్రాంత ప్రముఖులు పైడిపల్లి రవీందర్ రావ్, కల్వకుంట్ల నారాయణ, రాజుర సత్యం, జాన్సన్ నాయక్, అల్లాడి వెంకటేశ్వర్లు, మంత్రరాజం సురేష్, కొత్తపల్లి సురేష్, గంగారావు, బిసి రాజన్న వేలాదిమంది చిన్న జీయర్ స్వామి భక్తులు తో పాటు వేద పండితులు వికాస్ అత్తారింటికి సభ్యులు డాక్టర్ దాస్యం విజయ్ కుమార్, కొందుకూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కెకె ఓసిపి ని సందర్శించిన డైరెక్టర్ వెంకటేశ్వర్లు

**మందమర్రి, అక్టోబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

ఏరియా లోని కేకే ఓసీపీ ని సింగరేణి డైరెక్టర్ (పీ-పీ)ప్రాజెక్ట్ ప్లానింగ్ కె వెంకటేశ్వర్లు సందర్శించారు. ఆదివారం ఓసిపి నీ సందర్శించిన ఆయన ప్రాజెక్ట్ స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యూ



పాయింట్ నుండి మైనింగ్ కార్యకలాపాలను పరిశీలించారు. అదేవిధంగా, ఆఫ్‌లోడింగ్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రతినిధులను వెంటనే ఓబీ వెలికితీత పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ, ప్రాజెక్ట్ అధికారి ఎం మల్లయ్య, ఇన్‌ఛార్జ్ మేనేజర్ శ్రీధర్ గౌడ్, రక్షణ అధికారి ఎన్ పైడయ్య, ఎక్స్‌ప్రెస్‌వే ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేవుడు లేనిదే జీవుడు లేడు

### మాధవ సేవగా సర్వ ప్రాణి సేవ చేద్దాం .... శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి ఖానాపూర్ లో శ్రీ గోదా శ్రీకృష్ణ ఆలయం ను ప్రతిష్టించిన జీయర్ స్వామి

### జై శ్రీమన్నారాయణనామ స్మరణతో మారుమోగిన ప్రాంగణం

**ఖానాపూర్ టౌన్ అక్టోబర్ 26 సూర్య మేజర్ న్యూస్**

సృష్టికర్త దేవుడు లేనిదే జీవుడు లేడని మాధవ సేవగా సర్వప్రాణి సేవ చేసి తరించాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ లో గల శ్రీ గోదా శ్రీకృష్ణ దేవాలయ ప్రతిష్ట కార్యక్రమానికి ఆదివారం ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి వారిని స్థానిక ఎన్టీఆర్ చౌక్ నుండి ఆలయ ప్రాంగణం వరకు ఖానాపూర్ నిర్మల్ మామడ పొన్కల్ వికాస తరంగిణి భక్తులు ఘనంగా మేళ తాళాలతో శ్రీమన్నారాయణ నామస్మరణతో స్వాగతించారు. అనంతరం ఆయన



ఆలయ ప్రాంగణంలో జరిగిన హెూమాలను సందర్శించి, శ్రీ గోదా శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టను చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంట్లో దీపం పెట్టి పూజలు నిర్వహిస్తే ఆ కుటుంబంలో దీప కాంతి వలె శాంతి సౌభాగ్యాలు కలిగినట్లే, దేవాలయాలు నిర్మించి అందులో వాళ్లకు ఇష్టమైన ఆయా దేవత విగ్రహాలను దీపారాధన చేసి పూజిస్తే ఆ గ్రామాలకు పట్టణాలకు ప్రజల శాంతి సౌభాగ్యాలకు ఆ దేవాలయం నిలయంగా మారుతుందని సూచించారు. మనిషికున్న చెడు అహంబావా మార్గాలన మలిచే శక్తి దైవభక్తి ఆధ్యాత్మిక చింతనకే ఉందని తెలిపారు. ఆలయాలు నిర్మించడం సంతోషకరమని వద్దిపర్తి వెంకటరమణ సంకల్పాన్ని రూప రెడ్డి అనిత రెడ్డి రూపంలో ఆలయ నిర్మాణ సహకారాలు అందించి సఫలం చేశారని చిన్న జీయర్ స్వామి అన్నారు. దినచర్యలో గాలి నీరు అగ్ని శ్వాస నిలుపుకోవడానికి ఎంత అవసరమో ఆ శ్వాసలో భగవ భగవత్ ఆరాధన ఎంత ఉంటే అంత ఆనందం తృప్తి జీవితానికి మిగిలిన మిగులుతుంది అన్న జ్ఞానాన్ని మనిషి తెలుసుకోవాలన్నారు. ఎంత సంపాదించినా ఎంత చేసినా చివరికి మిగిలేది మంచి జ్ఞాపకాలేనని అన్నారు. శ్రీ గోదా శ్రీకృష్ణ ఆలయంలొ సంవత్సరాంతం నిత్య పూజ జరపాలని ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని పునీతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ప్రాంత ప్రముఖులు పైడిపల్లి రవీందర్ రావ్, కల్వకుంట్ల నారాయణ, రాజుర సత్యం, జాన్సన్ నాయక్, అల్లాడి వెంకటేశ్వర్లు, మంత్రరాజం సురేష్, కొత్తపల్లి సురేష్, గంగారావు, బిసి రాజన్న వేలాదిమంది చిన్న జీయర్ స్వామి భక్తులు తో పాటు వేద పండితులు వికాస్ అత్తారింటికి సభ్యులు డాక్టర్ దాస్యం విజయ్ కుమార్, కొందుకూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట విద్యారత్న అవార్డును అందుకున్న భాష్యం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్

**నిర్మల్, అక్టోబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలో నిర్వహించిన"విశిష్ట సేవా పురస్కారాల్లో" భాగంగా భాష్యం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు టి.ప్రశాంత్ "విశిష్ట విద్యారత్న-2025"అవార్డును అందుకున్నారు.ఈ ప్రతిష్టాత్మక అవార్డును "పాటే మా ప్రాణం"లయన్స్ క్లబ్ వారియర్ సంస్థలు సంయుక్తంగా ప్రదానం చేశాయి.ఈ సందర్భంగా భాష్యం హైస్కూల్ అధ్యక్షులు పూండ్రు సుధాకర్ రెడ్డి,డైరెక్టర్ ప్రియ కపిల్,కరస్పాండెంట్ కౌశిక్ అవార్డు గ్రహీత ప్రశాంత్ కు అభినందనలు తెలిపారు.అనంతరం టి.ప్రశాంత్ మాట్లాడుతూ ఈ అవార్డు తనకు లభించడం విద్యార్థులు,పాఠశాల టీచర్స్,తన తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే సాధ్యమైంది అని తెలిపారు.ఈ గౌరవాన్ని వారికి అంకితం చేస్తున్నాను" అని పేర్కొన్నారు.



## సాంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు చేరాలి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**తిర్యాణి, అక్టోబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసుల సంస్కృత సంప్రదాయాలు భావితరాలకు అందేలా చూడాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మండలంలోని ఏదలపాడు గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన వెడ్మ రాము 38వ వర్ధంతి సభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆదివాసీల సాంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవని అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలతోనే ఆదివాసులకు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు వచ్చిందన్నారు. పశ్చాత్య దేశాల మోజులో పడి మన జీవన విధానాన్ని మరచి పోవద్దని సూచించారు. కుంరం సూరు, కొమురం భీమ్ లాంటి మహానుభావుల వల్లే మనం అనేక రంగాల్లో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. నాడు జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేసి అసువులు బాసిన కొమురం భీం కు నాటి పోరాటం ఉధృతం కావడానికి వెడ్మ రాము తన కళారూపాలతో ఆయా గ్రామాల ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్ది ఉద్యమానికి సహకారమందేలా కృషి చేసిన ఘనత వెడ్మ రాముకే దక్కిందని అన్నారు. కళారూపాలు, దేశవ్యాప్తంగా వ్యాపించాయని అన్నారు. ఆదివాసులు అంటేనే సంస్కృతి సాంప్రదాయమని, నిలువెత్తు నిదర్శమని సూచించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ పోరాట వీరుల ఆశయాలు నెరవేరాలంటే ప్రతి ఒక్కరు విద్యావంతులైనప్పుడే అది సాధ్యమవుతుందన్నారు. అన్ని రంగాల్లో రాణించడం జరుగుతుందని గుర్తు చేశారు. వీరుల త్యాగాలను మరువరాదని, వారిని ప్రతి ఏటా స్మరించుకోవడం గొప్ప విషయం అన్నారు. నేటి యువత వారీ అడుగుజాడల్లో పయనిస్తూ వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. అలాగే కొమరం భీమ్ వారసులకు ఏ విధంగా అయితే ప్రభుత్వ పలాలు అందజేయడం జరిగిందో కళాతపస్వి, వెడ్మ రాము కుటుంబంలో సైతం ఒకరిద్దరికి ప్రభుత్వ ఉద్యోగం



ఇవ్వడంతోపాటు తన వారసులు ఆర్థికంగా నిలదొక్కునేలా ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి తమవంతుగా ప్రత్యేక కృషి చేయనున్నట్లు తెలిపారు. ఏదలపాడు గ్రామాన్ని టూరిజం లో భాగంగా అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామని చెప్పారు. జోడేఘాట్ లో ఏర్పాటు చేసిన విధంగా తోటి కులస్తులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి సైతం తమ వంతు ప్రత్యేక కృషి చేస్తానని పూర్తిస్థాయిలో హక్కులు కల్పించేందుకు చర్యలు చేపడతామనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, డిడి రమాదేవి, జి సి డి ఓ శకుంతల, ఏ టి డి ఓ చిరంజీవి, గిరిజన క్రీడల జిల్లా అధికారి మడావి శేకు, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు జువ్వాజీ అనిల్ గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు హనుమాన్ల జగదీష్, పిఎసిఎస్ చైర్మన్ సుంచు శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం రాజయ్య, బుర్ర మధుకర్, తోటి బిరుదు గోండ్ సేవా సంఘం నాయకులు మార్సకోలా తిరుపతి, సంతోష్, దస్రు, తిరుపతి, ఆయా ఆదివాసి సంఘాల నాయకులు, నాయకులు, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కాలనీకి సుభాష్ నగర్ అని నామకరణం

### - ఆమోదం తెలిపిన మున్సిపల్ కమిషనర్

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

పురపాలక సంఘం యందు ఉన్నటువంటి సోఫీనగర్ దర్గా వెనకాల సుమారుగా 300 వందల కుటుంబాలు నివాసముంటున్నాయి. కాని ఈ ప్రజలు నివాసప్రాంతం శాంతి నగర్ సోఫీనగర్ మధ్యలో కలదు, కావున ఈ ప్రాంతమునకు శాంతి నగర్ అని కొందరు, సోఫీనగర్ అని కొందరు పిలవడం జరిగింది, దీని




వలన ఈ ప్రాంత ప్రజలు చాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి, ఈ ప్రాంతములో నివసిస్తున్న ప్రజల ఇబ్బందులు కష్టాలు వర్ణనాతీతం ఈ కష్టాలను గట్టేక్కించుకోవాలని మున్సిపల్ కమీషనర్ ను కోరగా, ఈ ప్రజలకు కాలనీకి హద్దులు, పేరు లేని కారణంగా గుర్తింపు లేదని గ్రహించిన మున్సిపల్ యంత్రాంగం ప్రజాభిప్రాయ సేకరణలో ఈ ప్రాంతవాసులు సుభాష్ నగర్ కాలని అని నామకరణము కోరినారు. ఈ విషయమును కౌన్సిల్ యందు కౌన్సిలర్ల సమక్షం లో నిర్ణయం తీసుకొనుటజరిగింది. దీనికీ మున్సిపల్ కమీషనర్ ఆమోదం తెలపడంతో ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తపరిచారు, వెనువెంటనే సుభాష్ నగర్ అని బోర్డులతో హద్దులు నియమించుకోవడం జరిగింది.

## ప్రతిభా అవార్డు అందుకున్న బెల్లంపల్లి విద్యార్థులు

**బెల్లంపల్లి, అక్టోబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

హైదరాబాద్ లో విప్ర్ ఫౌండేషన్ జోన్ 16 తెలంగాణా ఆధ్వర్యంలో కెఎల్ఎన్ ప్రసాద్ ఆడిటోరియం లక్డీకాపూల్ లో ప్రతిభా అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, బి.టెక్ విభాగాల్లో 90 శాతం తో ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రతిభా అవార్డులతో సత్కరించారు. ఇందులో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన బి.టెక్ మొదటి సంవత్సరంలో 9.88 జీపీఏ తో ఉత్తీర్ణులైన వారిలో, వశిష్ట్ పాండే, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో తెలంగాణా సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల షేక్ పేట్ సీవోఈ నుండి 99 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన ప్రథమ్ పాండే, ఇంటర్మీడియట్‌లో 90 శాతం జీపీఏ తో ఉత్తీర్ణులైన ఛవి శర్మలను కండువా కప్పి ప్రతిభా అవార్డులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జోన్ 16 విప్ర్ ఫౌండేషన్ అధ్యక్షుడు హరికిషన్ ఓఝా, మంత్రి రామ్‌దేవ్ నాగ్లా, కోఆర్డినేటర్ ఆనంద్ శర్మ ఇతర సభ్యులు పాల్గొన్నారు.




### తిలక్ వాకర్స్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో

## సామూహిక వివాహ మహోత్సవం

**బెల్లంపల్లి, అక్టోబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ శివాలయంలో ఆదివారం తిలక్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వివాహ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకట స్వామి, మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలోకి భారీగా చేరికలు

**కాసిపేట, అక్టోబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలం దేవాపూర్ నుండి బిజెపిలోకి భారీగా చేరికలు జరిగాయి. ఆదివారం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్, మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్ ఆధ్వర్యంలో యువకులు పార్టీలకు చేరారు. బిజెపి చేస్తున్న అభివృద్ధి



పథకాలకు ఆకర్షితులై పోలవేణి పోషన్న వారి మిత్రబృందంతో కలిసి భారతీయ జనతా పార్టీలకు చేరినట్లు తెలిపారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దేవునూరి సంతోష్ కుమార్, మండల ఉపాధ్యక్షులు భాకి కిరణ్, నాయకులు కసాడి రమేష్, రామిళ్ళ మహేష్, పోలవేణి పర్వతాలు, కోడూరి రమేష్, చిలుక మల్లేష్ ,సోల శ్రీనివాస్, కాలవేని రమేష్, జంగిలి రాజ్ కుమార్, జాడి లింగయ్య , సందవేణి సంజీవ్ , పవన్ ,అంజి, రవీందర్, శ్రీనివాస్, రాకేష్, మహేష్, శివ, నవీన్ , అభి, మైనార్టీ నాయకులు అనీఫ్, హరీఫ్ , గౌస్ ,జమీర్, సోహెల్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో మందమర్రి డిగ్రీ విద్యార్థుల విశేష ప్రతిభ

**మందమర్రి, అక్టోబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న కాకతీయ యూనివర్సిటీ రాష్ట్రస్థాయి క్రీడల్లో మందమర్రి పట్టణానికి చెందిన డిగ్రీ విద్యార్థులు విశేష ప్రతిభను కనబరిచారు. వరంగల్ జిల్లా హన్మకొండ క్యాంపస్ మైదానంలో ఆదివారం



నిర్వహించిన పేస్ 2 సాఫ్ట్ బాల్ క్రీడా పోటీల్లో మంచిర్యాల జిల్లా మిమ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆడెపు రిషికుమార్, అంకం శ్రీకర్, ఉప్పు అఖిల్, సాయి ప్రభాస్ లు ప్రతిభ కనబరిచి మంచిర్యాల జిల్లాకు ద్వితీయ బహుమతిని తీసుకువచ్చారు. ఈ గ్రూపులో మందమర్రి పట్టణానికి చెందిన ఆడెపు రిషికుమార్, అంకం శ్రీకర్, ఉప్పు అఖిల్, సాయి ప్రభాస్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి రన్నరప్ కప్ ను సాధించడంలో కీలక పాత్ర పోషించారు. డిగ్రీ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో క్రీడా విజయంలో ముందుండడం, సమాజంలో ప్రోత్సాహాన్ని, క్రీడా సంస్కృతి అభివృద్ధిని తెచ్చిపెడుతోంది. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, తోటి విద్యార్థులు వీరిని ప్రత్యేకంగా అభినందించారు.

### భీమన్న గుట్ట ప్రాంత భూమి కేటాయింపుపై

## ముదిరాజ్ కోర్ కమిటీ అత్యవసర సమావేశం

### భీమన్న గుట్టప్రాంతాన్ని రక్షించాలని ముదిరాజ్ సంఘం తీర్మానం

**నిర్మల్ అక్టోబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని ముదిరాజుల ఆరాధ్య దైవం భీమన్న గుట్ట పాంతంపై ఇతర నిర్మాణాలు జరుగుతున్న నేపథ్యంలో ముదిరాజ్ జిల్లా కోర్ కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో భీమన్న గుట్ట ముదిరాజ్ సమాజానికి కేటాయించాలనే డిమాండ్‌తో ఉద్యమాన్ని కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. రేపటి నుండి ఉద్యమ



కార్యక్రమాలను విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసారు. మొదటగా జిల్లా కలెక్టర్‌కు భూమి కేటాయింపు కోరుతూ వినతి పత్రం సమర్పించనున్నారు. తదుపరి దశలో ప్రభుత్వం నుంచి స్పందన రాకపోతే రిలే నిరాహార దీక్షలు, జిల్లా వ్యాప్తంగా గ్రామాల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని కమిటీ తీర్మానించడం జరిగింది. అలాగే ఈ అంశంపై ప్రజా ప్రతినిధులు, మంత్రులను కలసి భీమన్న గుట్ట భూకేటాయింపుపై చర్యలు తీసుకోవాలనే దిశగా ఒత్తిడి తేవాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ జిల్లా కోర్ కమిటీ నాయకులు దర్శనం దేవేందర్, ఏపూరి ప్రమోద్, సుంకరి సాయి, శేఖర్, శంకర్, సుంకరి రాజేష్, సుంకరి పోతన్న, గంగాధర్, రఘునాథ్, రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### సంజీవయ్య కాలనీలో పోలీసుల కార్డెన్ సెర్చ్

## 55 బైకులు సీజ్

**కాగజ్నగర్ టౌన్ అక్టోబర్ 26 సూర్యా మేజర్ న్యూస్**

శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డెన్‌సర్చ్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కాగజ్‌నగర్ డీఎస్పీ వహీదుద్దిన్ అన్నారు. కాగజ్‌నగర్ టౌన్ సీఐ కె. ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని సంజీవయ్య కాలనీలో ఎస్ఐ లక్ష్మణ్, ఈస్గాం ఎస్ఐ కళ్యాణ్, 30 మంది పోలీసు సిబ్బందితో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పి మాట్లాడుతూ సైబర్ మోసాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నివారణ అందరి బాధ్యత అన్నారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే, డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా స్థానిక వ్యాపారులు సహకరించాలని ఆయన సూచించారు. ప్రజల నుండి ట్రాఫిక్ సమస్య పై నిత్యం ఫిర్యాదులు అందుతున్నాయని, నిబంధనలను అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేయాలని డిఎస్పీ ఈ సందర్భంగా పోలీస్ అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా కార్డెన్ సర్చ్ ప్రోగ్రాంలో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 55 బైక్‌లు సీజ్ చేశారు.



## కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి

### వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలి - యాదగిరి సత్తయ్య అధ్యక్షులు డిమాండ్

**శ్రీరాంపూర్, అక్టోబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా యూనియన్ కార్యాలయంలో జరిగిన కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నూతన కమిటీ ఎన్నికకు పర్యవేక్షకులుగా మంద మాకాంత్, ఏ బి కే యం యస్ జాతీయ కార్యవర్గ సభ్యుల సమక్షంలో యాదగిరి సత్తయ్య అధ్యక్షులు శ్రీరాంపూర్ ఏరియా నూతన కమిటీని ప్రకటించినారు. అనంతరం




మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు అవిశ్రాంతంగా పనిచేస్తున్న సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ ప్రతినిధులు. సింగరేణి పరిశ్రమ సంస్థ ప్రతి సంవత్సరానికి నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకతలో కీలక భూమిక పోషిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కోలిండియా మాదిరిగా హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసినారు. సంస్థపరంగా 70 శాతం ఉత్పత్తి సంస్థ టర్నోవర్, సంస్థ లాభాలలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ చెమట చుక్కలు ఉన్నాయని లాభాల వాటలో భాగస్వాములను చేయాలని బిఎంఎస్ చేసిన డిమాండ్ మేరకు రూపాయలు 5500 చెల్లించినారని ఉద్యోగ సామాజిక భద్రత కోసం నిరంతరం అవిశ్రాంతంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల శ్రమదో సాధించిన ఉత్పత్తి ఉత్పాదకతలో బోనస్ యాక్ట్ 1965 ప్రకారము దీపావళి బోనస్ (పి. ఎల్. ఐ) పెర్ఫార్మెన్స్ లింక్డ్ ఇన్సెంటివ్ కోల్ ఇండియా మాదిరిగా కాంట్రాక్ట్ కార్మికులకు దీపావళి బోనస్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా నూతన కమిటీ ఏరియా ఉపాధ్యక్షులుగా నీరటి సురేష్, కార్యదర్శిగా కలవైన స్వామి, జాయింట్ సెక్రటరీలుగా మర్కారి క్రాంతి కుమార్, కాంపెల్లి రమేష్, బి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నామిని వెంకటేష్, మానుగు విజయ్, రమేష్, కోశాధికారిగా ఇందూరి నరేష్ నియమించబడినారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు నాతాడి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఐలవేణి శ్రీనివాస్, ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్, బొంపల్లి రమేష్, రాజారాం కిరణ్, కటుకూరి సతీష్, జల్లా తిరుపతి, కోమ్మ బాపు, మహేందర్, బుర్ర అరుణ్ గౌడ్, బోడకుంట శ్రీధర్, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## బీసీ విద్యార్థి దీక్షను విజయవంతం చేయండి

### - బీసీ స్టూడెంట్స్ జేఏసీ

**బెల్లంపల్లి, అక్టోబర్ 26, సూర్య మేజర్ న్యూస్:**

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలోజేఏసీ చైర్మన్ కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో నవంబర్ 4 నుంచి 8 వరకు బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి బీసీ విద్యార్థి దీక్షకు సంబంధించిన పోస్టర్లను జేఏసీ గౌరవ అధ్యక్షులు, సలహాదారులు డాక్టర్ జంపాల రాజేష్, వలిగొండ నర్సింహ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమాల గడ్డ ఆయన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద నవంబర్ 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు బీసీ స్టూడెంట్ జేఏసీ



ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి బీసీ విద్యార్థి దీక్షను బీసీల్లో ఉన్న మేధావులు యువత విద్యార్థులు సబ్బండ వర్గాలు విచ్చేసి విజయవంతం చేయాలని అదేవిధంగా దీక్ష కూర్చున్నటువంటి విద్యార్థులకు ప్రతి ఒక్కరు మద్దతు తెలిపాలని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ను కేంద్రం వెంటనే పార్లమెంట్ అమలు పరిచి, రాజ్యాంగం సవరణ చేసి 9 వ షెడ్యూల్ లో పెట్టాలి అని వారు డిమాండ్ చేసారు. బీసీలకు రావాల్సిన రిజర్వేషన్ విషయంలో అడ్డుపడుతున్న వ్యక్తులకు మేము ఒకటే సూచిస్తున్నామని మాకు రావాల్సిన వాటాను మాకు విడుదల చేయకపోతే భవిష్యత్తులో మా బీసీలకు రావాల్సిన రిజర్వేషన్లు ఇవ్వకుంటే భవిష్యత్తులో విద్యార్థులందరినీ కలుపుకొని బీసీ ఉద్యమాన్ని మరింత ఉద్రిక్తం చేసి ఎవరు అయితే బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న దుష్ట ద్రోహుల ఇండ్లు, కార్యాలయాలు ముట్టడి చేసి బయటికి వెళ్లకుండా చేస్తామని హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా బీసీ స్టూడెంట్ జేఏసీ నిర్వహిస్తున్న విద్యార్థి దీక్షను సబ్బండ వర్గాలు, అన్ని సామజిక విద్యార్థి సంఘాలు, బహుజన మేధావులు, బీసీ విద్యార్థి సంఘాలు, మద్దతుదారులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ అధ్యక్షులు చేరాల వంశీ, సీనియర్ నాయకులు రంగసాయి బట్టు, మొలుగురి బచ్చయ్య, బీసీ స్టూడెంట్స్ జేఏసీ వైస్ చైర్మన్, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు వెంకట్, మామిడాల రవి కుమార్, కోలా శేఖర్, వెంబటి అబిలాష్, అధికార ప్రతినిధిలు కడారి రమేష్, నూకల మధు, ప్రణయ్ భాస్కర్, శ్రీధర్ యాదవ్, సంతోష్, లింగేష్,శివ, కార్తీక్,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేవుడు లేనిదే జీవుడు లేడు

### మాధవ సేవగా సర్వ ప్రాణి సేవ చేద్దాం .... శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి ఖానాపూర్ లో శ్రీ గోదా శ్రీకృష్ణ ఆలయం ను ప్రతిష్ఠించిన జీయర్ స్వామి జై శ్రీమన్నారాయణనామ స్మరణతో మారుమోగిన ప్రాంగణం

**ఖానాపూర్ టౌన్ అక్టోబర్ 26 సూర్య మేజర్ న్యూస్**

సృష్టికర్త దేవుడు లేనిదే జీవుడు లేడని మాధవ సేవగా సర్వప్రాణి సేవ చేసి తరించాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి అన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ లో గల శ్రీ గోదా శ్రీకృష్ణ దేవాలయ ప్రతిష్ట కార్యక్రమానికి ఆదివారం ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి వారిని స్థానిక ఎన్టీఆర్ చౌక్ నుండి ఆలయ ప్రాంగణం వరకు ఖానాపూర్ నిర్మల్ మామడ పొన్కల్ వికాస తరంగిణి భక్తులు ఘనంగా మేళ తాళాలతో శ్రీమన్నారాయణ నామస్మరణతో స్వాగతించారు. అనంతరం ఆయన ఆలయ ప్రాంగణంలో జరిగిన హెూమాలను సందర్శించి, శ్రీ గోదా శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టను చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంట్లో దీపం పెట్టి పూజలు నిర్వహిస్తే ఆ కుటుంబంలో దీప కాంతి వలె శాంతి సౌభాగ్యాలు కలిగినట్లే, దేవాలయాలు నిర్మించి అందులో వాళ్లకు ఇష్టమైన ఆయా దేవత విగ్రహాలను దీపారాధన చేసి పూజిస్తే ఆ గ్రామాలకు పట్టణాలకు ప్రజల శాంతి సౌభాగ్యాలకు ఆ దేవాలయం నిలయంగా మారుతుందని సూచించారు. మనిషికున్న చెడు అహంబావా మార్గాలన మలిచే శక్తి దైవభక్తి ఆధ్యాత్మిక చింతనకే ఉందని తెలిపారు. ఆలయాలు నిర్మించడం సంతోషకరమని వద్దిపర్తి వెంకటరమణ సంకల్పాన్ని రూప రెడ్డి అనిత రెడ్డి రూపంలో ఆలయ నిర్మాణ సహకారాలు అందించి సఫలం చేశారని చిన్న జీయర్ స్వామి అన్నారు. దినచర్యలో గాలి నీరు అగ్ని శ్వాస నిలుపుకోవడానికి ఎంత అవసరమో ఆ శ్వాసలో భగవ భగవత్ ఆరాధన ఎంత ఉంటే అంత ఆనందం తృప్తి జీవితానికి మిగిలిన మిగులుతుంది అన్న జ్ఞానాన్ని మనిషి తెలుసుకోవాలన్నారు. ఎంత సంపాదించినా ఎంత చేసినా చివరికి మిగిలేది మంచి జ్ఞాపకాలేనని అన్నారు. శ్రీ గోదా శ్రీకృష్ణ ఆలయంలో సంవత్సరాంతం నిత్య పూజ జరపాలని ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని పునీతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ప్రాంత ప్రముఖులు పైడిపల్లి రవీందర్ రావ్, కల్వకుంట్ల నారాయణ, రాజుర సత్యం, జాన్సన్ నాయక్, అల్లాడి వెంకటేశ్వర్లు, మంత్రరాజం సురేష్, కొత్తపల్లి సురేష్, గంగారావు, బిసి రాజన్న వేలాదిమంది చిన్న జీయర్ స్వామి భక్తులు తో పాటు వేద పండితులు వికాస్ అత్తారింటికి సభ్యులు డాక్టర్ దాస్యం విజయ్ కుమార్, కొందుకూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

